

నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365



WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

PRGI NO: APTEL/26/A5450

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...





Contact Number
9059328777



ఆంధ్రప్రదేశ్ ( క్రిష్ణ) సోమవారం 20-07-2026 సంపుటి: 01 సంచిక : 16 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Andhrapradesh(Krishna) Monday 20-07-2026 Volume :01 Issue: 16 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani




## గిరి పుత్రులకు ఇచ్చిన మాట
# నిలబెట్టుకున్న పవన్ కళ్యాణ్

- మూడు గ్రామాలకు రూ.1 కోట్ల అభివృద్ధి సదుపాయాలు
- బల్లగరువు పర్యటనలో ఇచ్చిన హామీని అమలు చేసిన ఉప ముఖ్యమంత్రి
- ఉపాధి హామీ నిధులతో అంగన్‌వాడీ కేంద్రాలు సహా పలు అభివృద్ధి పనులు పూర్తి

**అమరావతి:-**
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజనులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. బల్లగరువు పర్యటనలో ఇచ్చిన హామీని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిలబెట్టుకున్నారు. ఇటీవల బల్లగరువు పర్యటన సందర్భంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకువచ్చారు. ఉపాధి హామీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ గ్రామంలో సుమారు కోటి రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను పూర్తి చేయించారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం, తాగునీటి వసతులు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులను పూర్తి చేయించారు. గ్రామంలోని చిన్నారులు, మహిళల విజ్ఞప్తి మేరకు రూ.55 లక్షల వ్యయంతో మూడు కొత్త అంగన్‌వాడీ భవనాలను నిర్మించారు. అలాగే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా బోరు


-మిగతా 2 లో

## సీమ జిల్లాలపై
# సీఎం ఫోకస్

### స్థానిక ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ వ్యూహం

- 20 సీట్లలో స్వల్ప ప్రతికూలతలు
- 12 చోట్ల కలహాల కుంపట్లు
- క్షేత్రస్థాయి పరిస్థితులపై సర్వే నివేదిక
- దిద్దుబాటు చర్యలపై చంద్రబాబు దృష్టి
- స్థానిక పోరుకు పకడ్బందీగా వ్యూహ రచన

**37 నియోజకవర్గాలపై ప్రత్యేక నిఘా**



**తిరుపతి (రాయలసీమ), -**
మరో రెండు మూడు నెలల్లో స్థానిక ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాయలసీమ జిల్లాలపై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ప్రత్యేక సర్వే జరిపించాలని, ఈ వేదికలు ముఖ్యమంత్రి వద్దకు చేరాయని సమాచారం. సీమలో ప్రధానంగా 37 అసెంబ్లీ స్థానాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తాజాగా సర్వేల నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ఇందులో 20 చోట్ల పలురకాల కారణాలతో అధికార పక్షం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని, 12 చోట్ల కూటమి పార్టీల మధ్య సమన్వయ కొరవడిందని, అలాగే ప్రతిపక్ష శాసనసభ్యులున్న 7 చోట్ల ఆధిక్యత సాధించడానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆ నివేదికలు పేర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఆ సర్వే నివేదికల ఆధారంగానే పార్టీ శ్రేణులకు ప్రత్యేక శిక్షణ, ఇంటింటి ప్రచారం, కూటమి నేతల మధ్య సమన్వయం వంటి చర్యలతో స్థానిక ఎన్నికలకు సిద్ధం అయ్యేలా చంద్రబాబు వ్యూహ రచన చేస్తున్నారు. రాయలసీమ పరిధిలో 2024లో జరిగిన ఎన్నికల్లో మొత్తం 55 అసెంబ్లీ స్థానాల్లో 49 స్థానాలను తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి పార్టీలు గెలుచుకున్నాయి.

-మిగతా 2 లో



## జమ్మూకశ్మీర్‌లో
# జలప్రళయం

- 17 మంది మృతి.. నలుగురు గల్లంతు
- వివిధ ప్రాంతాలపై కుప్పకూలిన ఇళ్లు
- నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన బస్సులు
- పూంచ్‌లో 77, రాజౌరీలో 103 మి.మీ.ల వర్షపాతం
- అమర్‌నాథ్, వైష్ణోదేవి యాత్రలు రద్దు
- 23 వరకు భారీ వర్ష సూచన

**రాజౌరి/జమ్మూ -**
జమ్మూకశ్మీర్‌లోని పూంచ్, రాజౌరి జిల్లాల్లో భారీ వర్షాలు, మెరుపు వరదలు కారణంగా కనీసం 17 మంది మరణించారు. ఐదు గురు గల్లంతయ్యారు. 16 మంది మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు 28 గంటల కాలంలో నివాస ప్రాంతాలు ముంచెత్తడంతో ఇళ్లు కూలిపోయాయి. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు తెలిపారు. పూంచ్ జిల్లాలోని సూరన్ కోట్ తహసీల్‌లో అత్యధిక నష్టం వాటిల్లింది. తప్పిపోయిన వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు

-మిగతా 2 లో




# సూపర్ సింధు

- జపాన్ ఓపెన్ టైటిల్ వశం
- ఫైనల్లో యమగూచిపై ఘన విజయం

**టోక్యో (జపాన్)**
భారత అగ్రశ్రేణి షట్లర్, తెలుగు తేజం పి.వి సింధు చరిత్ర సృష్టించింది. జపాన్ ఓపెన్ సూపర్ 750 టైటిల్ సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా నిలిచింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో మూడుసార్లు ప్రపంచ చాంపియన్ అకానె యమగూచి (జపాన్)పై 21-17, 21-17తో పి.వి సింధు వరుస గేముల్లో గెలుపొందింది. 50 నిమిషాల టైటిల్ పోరు థ్రిల్లర్‌లో అన్‌సీడెడ్ సింధు అద్భుత విజయం సాధించింది. 2024 సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ (సూపర్ 300) తర్వాత సింధుకు ఇదే తొలి టైటిల్ కాగా.. 2022 సింగపూర్ ఓపెన్ (సూపర్ 500) తెలుగు తేజానికి ఇదే తొలి మేజర్ టైటిల్. 31 ఏండ్ల వయసులో జపాన్ ఓపెన్ విజేతగా నిలిచిన సింధు.. ఈ ఘనత సాధించిన తొలి భారత షట్లర్‌గా రికార్డు నెలకొల్పింది. మిక్సడ్ డబుల్స్‌లో టాప్ సీడ్ చైనా జోడీ ఫెంగ్, పింగ్‌లు విజేతలుగా నిలువగా.. పురుషుల సింగిల్స్‌లో క్రిస్టో పాపొవ్ (ఫ్రాన్స్) టైటిల్ సాధించాడు. మహిళల డబుల్స్‌లో కిమ్, కాంగ్ (దక్షిణ కొరియా), పురుషుల డబుల్స్‌లో ఫజర్, ఫిక్రి (ఇండోనేషియా) చాంపియన్లుగా అవతరించారు.

-మిగతా 2 లో

# నేడు సీజేపీ పార్లమెంట్ మార్చ్




- ప్రధాన్ రాజీనామాకు డిమాండ్
- అడ్డుకుంటే ఢిల్లీ మొత్తం నిరసనకారులతో నిండుతుంది
- కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటన
- ‘మార్చ్’ను విజయవంతం చేయాలని వాంగ్‌చుక్ పిలుపు

**న్యూఢిల్లీ -**
నీట్ పరీక్ష లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ సోమవారం పార్లమెంట్ మార్చ్ చేపడుతోంది. వర్షాకాల సమావేశాల నేపథ్యంలో జరుగుతున్న ఈ నిరసన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ‘చలో సంసద్’లో పాల్గొనే వారికి సీజేపీ పార్టీ కీలక సూచనలు చేసింది. ‘చలో సంసద్’లో పాల్గొనే వారు రాజకీయ పార్టీల

-మిగతా 2 లో

## గాజాకు మద్దతుగా
# లండన్‌లో భారీ ర్యాలీ



2 లో

## పరిశ్రమల రాకతో స్థానిగానే
# ఉద్యోగాలు

### సీఎం చంద్రబాబు కృషితో విస్తృతంగా పరిశ్రమల ఏర్పాటు

- విద్య పూర్తికాగానే నివాసమున్నచోటే ఉపాధి
- పరిశ్రమల రాకతో నిరుద్యోగ యువత వలసలకు బ్రేక్
- నీరా యూనిట్ల ఏర్పాటుతో వ్యాపారులుగా గీత కార్మికులు
- ఈడిగల ఉన్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం
- ఈడిగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి: -**
ఉన్నత విద్య పూర్తి కాగానే స్థానిగానే ఉద్యోగాలు లభించేలా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ బిడ్డలు ఉన్నత స్థానాల్లో ఉండాలన్న సంకల్పంతో సివిల్ సర్వీసెస్, డీఎస్సీ వంటి పరీక్షలకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ అందజేస్తున్నామన్నారు. ఈడిగలు, గౌడలను అన్నిరంగాల్లో రాణించేలా సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నీరా యూనిట్లు స్థాపించనున్నారని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో ఆదివారం ఈడిగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. గీత కార్మికుల సంక్షేమానికి ఆది నుంచీ సీఎం

-మిగతా 2 లో






## కీవ్‌పై రష్యా
# భారీ ఎటాక్

- ఒకరు మృతి, 16 మందికి గాయాలు
- నగరం అంతటా పేలుళ్లు
- ఒకదాని తర్వాత ఒకటి అన్నట్లుగా క్షిపణుల ప్రయోగం
- గంటల తరబడి దాడులు
- ఐదు జిల్లాల్లో అగ్ని ప్రమాదాలు
- ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు ధ్వంసం
- మంటల్లో ఇల్లు... నలుగురిని కాపాడిన సిబ్బంది
- ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా దాడి
- రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడి
- క్షిపణుల తయారీకి ఉక్రెయిన్‌కు లైసెన్సు
- ట్రంప్ వెల్లడి

2



## నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో
# కరోనా కొత్త కేసులు!

- క్యాన్సర్ చికిత్స పొందుతున్న బాలుడికి,
- డయాలసిస్ చేయించుకుంటున్న బాలికకు పాజిటివ్
- వారి కుటుంబ సభ్యులకు నిర్వహించిన పరీక్షల్లో నెగటివ్
- ఆందోళన వద్దని చెబుతున్న ఆరోగ్య శాఖ అధికారులు

**, అమరావతి:**
ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ కేసులు మళ్లీ స్వల్పంగా పెరుగుతున్నాయి. తాజాగా నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో రెండు కొత్త కేసులు వెలుగులోకి రావడం కొంత ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇద్దరు చిన్నారులకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివరాల్లోకి వెళ్తే, నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం నిడిగుంటపాలెంకు చెందిన మూడేళ్ల బాలుడు క్యాన్సర్ చికిత్స నిమిత్తం పుదుచ్చేరిలో ఉండగా, అతనికి కరోనా

-మిగతా 2 లో

# లార్డ్స్ వన్డేలో భారత్‌పై ఇంగ్లాండ్ విక్టరీ



- 20 పరుగుల తేడాతో విజయం
- సిరీస్ 2-1తో ఇంగ్లాండ్ సొంతం

**హైదరాబాద్ -**
ఇంగ్లాండ్‌తో మూడో వన్డేలో భారత్ పరాజయం పాలైంది. లార్డ్స్‌లో జరిగిన ఈ హైస్కోరింగ్ మ్యాచులో 20 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. దీంతో వన్డే సిరీస్‌ను 1-2తో కోల్పోయింది. ఈ పర్యటనలో భాగంగా టీ20 సిరీస్‌లోనూ టీమిండియా చిత్తుగా ఓడిపోయింది. 0-4తో బ్రూక్ సేన చేతిలో ఓటమి చవిచూసింది. మొత్తంగా ఈ పర్యటనలో భారత్..

-మిగతా 2 లో

# జమ్మూకశ్మీర్‌లో జలప్రళయం

(మొదటి తరువాయి)

ప్రయత్నాలు చేస్తున్నాయి. నిరంతర వర్షాలకు రోడ్లు దెబ్బతినడంతో కష్టాలు పెరిగాయి. పూంచ్‌లో 77 మిల్లీమీటర్లు, రాజౌరీలో 103 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

వివిధ ప్రాంతాలపై కుప్పకూలిన ఇళ్లు

సంఘటనా స్థలానికి చేరుకున్న ఆర్మీ బృందాలు ఒక ఇంటిని కట్టెలతోపాటు ఇంటి గోడ సిమెంట్ కింద శిథిలాల కింద చిక్కుకున్నారు. సహాయక బృందాలు 60 ఏళ్ల హస్నాబీ మరియు రెండేళ్ల ఫాయాన్ హుస్సేన్ మృతదేహాలను బయటకు తీశాయి. మిగిలిన ఇద్దరురైన్ ఒక మహిళ, నలుగురు పిల్లలు ఉన్నారు. గాల్లింజ్ ఆపరేషన్ కొనసాగుతోంది. జునాబుంద్ గ్రామంలో 28 ఏళ్ల నజీరా కౌసర్ ఇల్లు కూలిపోవడంతో మరణించింది. గాయపడ్డవారికి ఆమె భర్త ముస్తాక్ హుస్సేన్, ముగ్గురు పిల్లలను ఆస్పత్రికి తరలించారు. సురన్ కోట్ లో 22 ఏళ్ల షాహీద్ అన్వర్ ఇంటి కూలిపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు. మల్లోట్ లో ఇరామ్ అనే చిన్నారి నీటి ప్రవాహంలో మునిగిపోయింది. చందక్ ప్రధాన వంతెన దగ్గర ఒక మహిళ మృతదేహాన్ని నీటి నుంచి బయటకు తీశారు. పూంచ్ హవేలీ తహసీల్ లో ఆరు ఇళ్లు కూలిపోవడంతో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. రాజౌరీ పట్టణంలో నదిలో ఒక మహిళ మృతదేహం లభ్యమైంది. మెరుపు వరదలతో రాజౌరీలో బెలా కాలనీలో కార్లు, బైకులు, ఇతర వాహనకవాహనాలు కొట్టుకుపోయాయి. కోట్ల రూపాయల విలువైన ఆస్తి, వ్యవసాయ భూములు దెబ్బతిన్నాయి.

అమర్‌నాథ్, వైష్ణోదేవి యాత్రలు రద్దు

అమర్‌నాథ్, వైష్ణో దేవి యాత్రలను అధికారులు రద్దు చేశారు. కత్రా నైట్, వైష్ణోదేవి ప్రొఫైల్ లో ప్రజలు కొండల నీటి ప్రవాహాల కారణంగా రాకుండా నిరోధించారు. చార్ సరుస్సు, నితీష్ సరస్సులతో పాటు ఇతర కార్యక్రమాలు నిలిపారు. జెన్యం నది, ఇతర నదుల్లో ఇసుక తవ్వకాలు నిలిపేశారు.

23వరకు భారీ వర్షసూచన

శ్రీనగర్‌లో భారీ వర్షాలు కురిసాయి. జూలై 19 నుంచి 23 వరకు భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, మెరుపువరదలు సంభవించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. జమ్మూ ప్రాంతంలో ఎక్కువ ప్రభావం ఉంటుంది. జమ్మూ-శ్రీనగర్ హైవే, ఇతర రోడ్లు తెరిచి ఉన్నప్పటికీ ఒకేసారిగా ఉపయోగం రాకుండా ఉండాలని ప్రజలకు అధికారులు సూచించారు.

# సూపర్ సింధు

(మొదటి తరువాయి)

నువ్వా..నేనా

మహిళల సింగిల్స్ ఫైనల్ హోరాహోరీగా సాగింది. లోకల్ స్టార్ యమగూచి ఈ ఏడాది సింధుపై ఆడిన రెండు మ్యాచుల్లోనూ గెలుపొందింది. సింధు వరుసగా క్వార్టర్స్, సెమీఫైనల్లో ప్రత్యర్థుల వాకోవర్ ఇవ్వటంతో చెమటపట్టకుండా ఫైనల్‌కు చేరుకుంది. రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత సింధు.. టైటిల్ పోరులో సత్తా చాటింది. తొలి గేమ్‌లో 3-0తో మందంజ వేసింది. యమగూచి పుంజుకుని 5-5తో స్కోరు సమం చేసినా సింధు 9-6తో మెరిసింది. విరామ సమయానికి 9-11తో సింధు వెనుకంజ వేసింది. కానీ విరామం తర్వాత సింధు రెచ్చిపోయింది. వరుస పాయింట్లు సాధించింది. 12-12తో స్కోరు సమం చేయటంతో పాటు 16-12, 17-15తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 38 షాట్ల సుదీర్ఘ ర్యాలీలో పైచేయి సాధించిన యమగూచి 17-17తో సమవుజ్జీగా నిలిచింది. కానీ, ఇక్కడ కచ్చితమైన స్మాష్‌లు, క్రాస్ కోర్టు డ్రాప్స్‌తో సింధు వరుసగా నాలుగు పాయింట్లు ఖాతాలో వేసుకుంది. తొలి గేమ్‌ను 21-17తో సొంతం చేసుకుంది. కీలక రెండో గేమ్‌లోనూ సింధు జోరు తగ్గలేదు. యమగూచిపై ఎదురుదాడి చేస్తూ పాయింట్లు సాధించింది. 8-3, 14-7తో ముందంజలోకి దూసుకెళ్లింది. యమగూచి 17-19తో రేసులోకి వచ్చే ప్రయత్నం చేసినా.. సింధు 21-17తో రెండో గేమ్‌తో పాటు జపాన్ ఓపెన్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది.

# నేడు సీజేపీ పార్లమెంట్ మార్చ్

(మొదటి తరువాయి)

జెండాలకు బదులుగా జాతీయ జెండాను చేతిలో పట్టుకోవాలి. రాజ్యాంగ ప్రతిని లేదా గాంధీ, అంబేద్కర్, భగత్‌సింగ్‌లలో ఎవరో ఒకరి ఫొటోలను తీసుకురావాలి. ర్యాలీలో జై హింద్, భారత్ మాతాకీ జై, ఇంక్విలాబ్ జిందాబాద్, జై భీమ్ లాంటి అనుకూల నినాదాలు చేయాలి. శాంతి యుతంగా, అహింసావాదులుగా మార్చ్‌లో పాల్గొనాలని సీజేపీ తెలిపింది.

కేంద్రం పెద్ద తప్పు చేసింది

సోనమ్ వాంగ్‌చుక్‌ను కిడ్నాప్ చేసి కేంద్ర ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని కాక్రోచ్ జనతా పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. ఈ మేరకు ఎక్స్‌లోని సీజేపీ బ్యాకప్ అకౌంట్ సీజేపీ ఈజ్ బ్యాక్‌లో అభిజీత్ దీప్కే వీడియోను పోస్టు చేసింది. 'నిరాహార దీక్ష చేస్తున్న సోనమ్ వాంగ్‌చుక్‌ను కిడ్నాప్ చేసి కేంద్రం పెద్ద తప్పు చేసింది. ఆ తప్పుతో జంతర్‌మంతర్ మొత్తం నిరసనకారులతో నిండిపోతోంది. మీరు మమ్మల్ని అడ్డుకుంటే ఢిల్లీ మొత్తం నిరసనకారులతో నిండిపోతుంది. బీజేపీకి చెందిన 30 నుంచి 40 మంది గూండాలు, ఢిల్లీ పోలీసులు మా నిరసన ప్రదేశంలోకి చొరబడ్డారు. వారంతా దేశ వ్యతిరేక నినాదాలు చేసి ఈ ప్రాంతాన్ని రణరంగంలా మార్చేందుకు కుట్ర చేస్తున్నారు. వారిని మేం తీవ్రంగా వ్యతిరేకిస్తాం' అని సీజేపీ వెల్లడించింది.

మార్చ్‌ను విజయవంతం చేయండి..

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ దవాఖాన నుంచి మొదటి ప్రకటన చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించనున్న పార్లమెంట్ మార్చ్‌లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సోనమ్ తెల్లకాగితంపై రాసిన నోట్‌ను ఆయన భార్య గీతాంజలి ఆంగ్మో ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా పార్లమెంట్ మార్చ్‌కు పోలీసులు అనుమతి నిరాకరించినట్టు తెలుస్తోంది.

## గిరి పుత్రులకు ఇచ్చిన మాట

# నిలబెట్టుకున్న పవన్ కళ్యాణ్

ఏర్పాటు చేసి, నీటి సరఫరా కోసం పైప్‌లైన్లను నిర్మించారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యాలు కూడా మెరుగుపడ్డాయి. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో కరోనా కొత్త కేసులు!

(మొదటి తరువాయి)

సోకినట్లు వైద్యులు ధృవీకరించారు. కాగా, బాలుడి కుటుంబ సభ్యులకు, సమీప బంధువులకు నిర్వహించిన పరీక్షల్లో నెగటివ్ అని తేలింది. మరోవైపు, ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం రోలపాడుకు చెందిన 13 ఏళ్ల బాలిక కిడ్నీ సంబంధిత సమస్యలతో విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో డయాలసిస్ చేయించుకుంటోంది. జ్వరం, ఇతర లక్షణాలు కనిపించడంతో వైద్యులు పరీక్షలు నిర్వహించగా, ఆమెకు కోవిడ్ పాజిటివ్‌గా తేలింది. దీంతో బాలికను వెంటనే ఐసోలేషన్ వార్డుకు తరలించారు. ఆమె కుటుంబ సభ్యులకు నిర్వహించిన పరీక్షల్లో కూడా నెగటివ్ అని నిర్ధారణ అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 26 నుంచి జూలై 16 మధ్య కాలంలో మొత్తం 12 కోవిడ్ కేసులు, నాలుగు మరణాలు నమోదయ్యాయి. కడప జిల్లాలో అత్యధికంగా 8 కేసులు నమోదు కాగా, గుంటూరులో రెండు, విశాఖపట్నం, కాకినాడ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున కేసులు వెలుగు చూశాయి. మరణించిన వారంతా రక్తపోటు, మధుమేహం, కిడ్నీ వ్యాధుల వంటి ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతానికి కేసుల వ్యాప్తి తీవ్రంగా లేనందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది.

# పరిశ్రమల రాకతో స్థానికంగానే ఉద్యోగాలు

(మొదటి తరువాయి)

చంద్రబాబునాయుడు ప్రాధాన్యమిస్తూ వస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. మద్యం దుకాణాల లైసెన్స్ ఫీజులో 50 శాతం మేర రాయితీ ఇచ్చారన్నారు. 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు పెన్షన్ అందజేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదేనన్నారు. గీత కార్మికులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా నీరా యూనిట్లు స్థాపించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు.

**నివాసం ఉన్న చోటే ఉద్యోగాలు**

బీసీ బిడ్డలకు ఉన్నత విద్య అందించడంతో పాటు ఉన్నత స్థానాల్లో కూడా నిలవాలని సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం సివిల్ సర్వీసెస్, డీఎస్సీ, గ్రూప్ 2 సహా ఇతర పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ అందజేస్తున్నామని తెలిపారు. ఉన్నత చదువులు చదివి పోటీపడేటట్టు పట్టుకుని నిరుద్యోగులు ఉద్యోగాలకు వలసలు వెళ్లే బాధలు తప్పేలా సీఎం చంద్రబాబు రాయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. విద్యాభ్యాసం పూర్తి కాగానే, స్థానికంగా ఉద్యోగాలు లభించేటట్టు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పరిశ్రమలు నెలకొల్పుతున్నారని మంత్రి సవిత వెల్లడించారు.

**విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు**

టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఈడిగ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు మంత్రి సవిత చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఇంటర్ లో 80 శాతం మార్కులుపై పైబడిన ఈడిగ విద్యార్థులకు రూ.10 వేలు, 80 శాతం కంటే తక్కువ వచ్చిన విద్యార్థులకు రూ.8 వేల చొప్పున అందజేశారు. ఇంటర్ లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ల్యాప్ టాప్ లను మంత్రి సవిత అందజేశారు. టెన్త్ లో 80 శాతం మార్కులు సాధించిన ఈడిగ విద్యార్థులకు రూ.5 వేల చొప్పున అందజేశారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థులకు రూ.15 వేల చొప్పున అందజేశారు. 80 శాతం కంటే తక్కువ వచ్చిన విద్యార్థులకు రూ.3 వేల చొప్పున అందజేశారు. ప్రతిభా పురస్కారాలు అందజేసిన ఈడిగ సామాజిక సంక్షేమ సంఘ ప్రతినిధులను మంత్రి సవిత అభినందించారు. విద్యార్థులు విద్య పట్ల పూర్తి స్థాయి దృష్టి సారించాలని, తల్లిదండ్రుల ఆశలు నెరవేరుస్తూ అనుకున్న లక్ష్యాలకు చేరాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కుమార్ హార్యక్ష్య, గోపాల్, మాజీ జడ్పీటీసీ చిన్నప్పయ్య గౌడ్, అధిక సంఖ్యలో ఈడిగ సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

# గాజాకు మద్దతుగా లండన్‌లో భారీ ర్యాలీ

**-కొత్త ప్రధాని చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**-ఇజ్రాయిల్‌పై ఆయుధనిషేధం విధించాలి**
**-నెతన్యాహు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి**
**-ఆండీ బర్న్‌హామ్‌కు ప్రదర్శనకారుల డిమాండ్**



గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న జాతి హనన యుద్ధానికి నిరసనగా బ్రిటిష్ రాజధాని లండన్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. కాబోయే యూకే ప్రధాని తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రదర్శనకారులు డిమాండ్ చేశారు. అక్టోబర్ 2023 నుంచి 73,000 మందికి పైగా పాలస్తీనియన్లను బలిగొన్న ఈ ప్రాంతంపై ముట్టడి, యుద్ధాన్ని ముగించేలా టెల్ అవీవ్‌పై ఒత్తిడి తేవాలని, ఇజ్రాయిల్‌పై ఆయుధాల నిషేధం విధించాలని కోరుతూ లండన్‌లోని ప్రదర్శనకారులు రోడ్డెక్కారు. "మూడేండ్లు గా కొనసాగుతున్న జాతిహననం, బ్రిటన్‌లో ప్రపంచవ్యాప్తంగా న్యాయం, జవాబుదారీతనం కోసం బ్రిటన్ లో జరుగుతున్న ఉద్యమం మరింత బలంగా మారుతోంది," అని యూకేలోని పాలస్తీనా రాయబారి హుసామ్ జోమ్లోట్ ఎక్స్ పోస్ట్‌లో తెలిపారు. లండన్‌లో వేలాది మంది పాలస్తీనా కోసం నిరసన తెలుపుతున్నారని, పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణహోమాన్ని అంతం చేయడానికి, ఆ దేశంపై పూర్తిస్థాయి ఆయుధ నిషేధాన్ని విధించడంతో సహా, కొత్త ప్రధాని తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రదర్శన కారులు డిమాండ్ చేస్తున్నట్టు పాలస్తీనా సాలిడారిటీ క్యాంపెయిన్ పేర్కొంది. పదవీ విరమణ చేస్తున్న ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ హయాంలో జరిగిన మారణహోమాన్ని ఎదుర్కోవడంలో బర్న్‌హామ్ లేబర్ పార్టీ వ్యవహరించిన తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఇజ్రాయిల్ యుద్ధ నేరాలకు పాల్పడిందనడానికి ఆధారాలు పెరుగుతున్నప్పటికీ, ఆయన ప్రభుత్వం ఆ దేశానికి ఆయుధాలను సరఫరా చేస్తూనే ఉంది.

# సీమ జిల్లాలపై సీఎం ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

విషయం తెలిసిందే. దానికి తగినట్లుగానే గత రెండేళ్లలో పెండింగ్ నీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంతోపాటు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఒకవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే మరోవైపు కూటమి ప్రజాప్రతినిధుల పనితీరుపై దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు తరచుగా అంతర్గత సర్వే నివేదికలు తెప్పించుకుంటూ, ఐబీఆర్ఎస్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయం, కార్యకర్తల మనోభావాలు తెలుసుకుంటున్నారు. ఆ సర్వేల ఆధారంగా ఎక్కువ ఆరోపణలకు గురవుతున్న వారికి ప్రత్యక్షంగా, పరోక్షంగా హెచ్చరికలు జారీచేస్తూనే ఉన్నారు. ఆ ప్రయత్నాలతో కొందరిలో మాత్రం మార్పులు కనిపిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఓటర్ల సమగ్ర సర్వే (ఎస్ఎఆర్) పూర్తయిన వెంటనే వచ్చే సెప్టెంబర్ లో ముందుగా మునిసిపల్ ఎన్నికలు, తరువాత మండల ఎన్నికలు, ఆపై పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి చంద్రబాబు సన్నాహాలు మొదలు పెట్టినట్లు అధికార కూటమి వర్గాలు పేర్కొంటున్నాయి.

**క్షేత్రస్థాయిపై లోతుగా అధ్యయనం..**


తాజాగా చంద్రబాబుకు చేరిన నివేదిక ప్రకారం రాయలసీమ పరిధిలో సగానికిపైగా సీట్లలో అధికార కూటమికి కొంత ఇబ్బంది కలిగించే వాతావరణం ఉన్నట్లు తెలిసింది. ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల్లో ఆరేసి నియోజకవర్గాల్లో, ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాల్లో నాలుగేసి నియోజకవర్గాల్లో కూటమి శాసనసభ్యుల పనితీరు పట్ల ఇటు పార్టీ వర్గాల్లో, అటు ప్రజల్లో సానుకూలత తగ్గుతున్నట్లు తెలుస్తోంది. మరో 10 నియోజకవర్గాల్లో కూటమి పార్టీల మధ్య 2024 ఎన్నికల నాటి సయోధ్య తగ్గుముఖం పట్టిందని తెలిసింది. ఇక ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులున్న 7 నియోజకవర్గాల్లో దాదాపుగా అన్నిచోట్లా ప్రజల్లో మిశ్రమ స్పందన కనిపిస్తోందని సర్వే నివేదికలు పేర్కొన్నట్లు సమాచారం. ఈ అంశాలను అధ్యయనం చేయించిన చంద్రబాబు సమస్య తీవ్రత స్థాయిని బట్టి నిర్ణయాలు తీసుకోవాలని నిర్ణయించారని పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నారు. ప్రతివారం ఐబీఆర్ఎస్ ద్వారా కూటమి ఎమ్మెల్యేల పనితీరు, వారిపై వస్తున్న ఆరోపణలపై సర్వే చేయించడం, ఎప్పటికప్పుడు వ్యక్తిగతంగా వారిని హెచ్చరించడం, ఆయా జిల్లాల పర్యటన సందర్భంగా నియోజకవర్గ స్థాయి నాయకులతో చర్చించి పరిష్కరించడానికి కృషి చేయడం, అవసరమైన చోట్ల సీనియర్ నాయకుల కమిటీని పంపించి సమీక్షించి నివేదికలు తెప్పించుకోవడం వంటి మార్గాలను ఎన్నుకున్నట్లు తెలుస్తోంది.

**సర్దుబాట్లు.. దిద్దుబాట్లు..**

ఈ క్రమంలోనే లైంగిక వివాదం కారణంగా సస్పెన్షన్ లో ఉన్న సత్యవేడు శాసనసభ్యుని స్థానంలో పార్టీ పరంగా ఇన్ ఛార్జ్ శంకర్ రెడ్డికి అందరూ సహకరించాలని తిరుపతి జిల్లా పార్టీ నాయకులతో ప్రకటనలు చేయించారు. అలాగే అక్రమ మద్యం వివాదం కారణంగా సస్పెన్షన్ లో ఉన్న తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్ ఛార్జ్ జయచంద్ర రెడ్డిని పక్కన పెట్టి అన్నమయ్య జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి జనార్ధన రెడ్డి నేతృత్వంలో కొత్త ఇంచార్జిని ఎంపిక చేసే ప్రక్రియను ఇటీవలే మొదలు పెట్టారు. మెజారిటీ పార్టీ వర్గాల అభిప్రాయాల మేరకు ఆ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు శంకర్ యాదవ్ ను ఇన్ ఛార్జ్ గా ప్రకటించే సూచనలు కనిపిస్తున్నాయి. అన్నిటినీ మించి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ కార్యకలాపాలను గత నాలుగేళ్లుగా చూస్తూ వస్తున్న శాసనమండలి సభ్యుడు శ్రీకాంత్ ను తప్పించి ప్రత్యేకంగా అనంతపురం నుంచి పిలిపించుకున్న ప్రతినిధిని నియమించుకుని స్వయంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రత్యక్షంగా పర్యవేక్షించడం మొదలు పెట్టారు. ఇదే విధంగా స్థానిక శాసన సభ్యుల పట్ల పార్టీ వర్గాల్లో, ప్రజల్లో వ్యతిరేకత ఎక్కువగా ఉన్నవారి ని దారికి తెచ్చే కార్యక్రమంపై చంద్రబాబు స్వయంగా దృష్టి సారించారు. కొన్ని చోట్ల మార్పురాకపోతే ఎంతటి వారినైనా పక్కన పెట్టడం ఖాయమని కొందరికి జిల్లాల పర్యటనల్లోనే వ్యక్తిగత హెచ్చరికలు చేశారు. ఇంకోవైపు స్థానిక ఎన్నికల అవసరాల పేరుతో మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, అనగాని సత్యప్ర సాద్ లను డోన్, పులివెందుల, పుట్టపర్తి నియోజకవర్గాల పర్యవేక్షకులుగా నియమించారు. కొన్ని నియోజకవర్గాల్లో శాసన సభ్యులకు ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తున్న సీనియర్ నాయకులతో సమావేశాలు నిర్వహించే సమన్వయం కుదిర్చి పని చేయిస్తున్నారు.

# కీవ్‌పై రష్యా భారీ ఎటాక్

- ఒకరు మృతి, 16 మందికి గాయాలు
- నగరం అంతటా పేలుళ్లు
- ఒకదాని తర్వాత ఒకటి అన్నట్లుగా క్షిపణుల ప్రయోగం
- గంటల తరబడి దాడులు
- ఐదు జిల్లాల్లో అగ్ని ప్రమాదాలు
- ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు ధ్వంసం
- మంటల్లో ఇల్లు... నలుగురిని కాపాడిన సిబ్బంది
- ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా దాడి
- రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడి
- క్షిపణుల తయారీకి ఉక్రెయిన్‌కు లైసెన్సు
- ట్రంప్ వెల్లడి



కీవ్: ఉక్రెయిన్ రాజధానికి కీవ్‌పై రష్యా క్షిపణులు, డ్రోన్లు వర్షం కురిపించింది. 41 క్షిపణులు, 125 డ్రోన్లతో అతి పెద్ద దాడి చేసింది. దాడిలో ఒకరు మృతి చెందగా, 16 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు. ఈ తాజా దాడి రాత్రి 1:30 గంటల సమయంలో ప్రారంభమై కొన్ని గంటలు కొనసాగింది. నగరం అంతటా పేలుళ్లు మోగాయి. ఉక్రెయిన్ ఎయిర్ ఫోర్స్ ప్రకారం రష్యా రాత్రి సమయంలో 41 క్షిపణులు, 125 డ్రోన్లను ఉక్రెయిన్‌పై ప్రయోగించింది. అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ చెప్పిన ప్రకారం వాటిలో చాలా వాటిని రాజధాని కీవ్‌పై లక్ష్యంగా చేసుకున్నారు. కీవ్‌లోని ఐదు జిల్లాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించాయి. నివాస భవనాలు, కార్యాలయాలు, పారిశ్రామిక సైట్లు, హాస్టల్, వాహనాలు దెబ్బతిన్నాయని ఉక్రెయిన్ స్టేట్ ఎమర్జెన్సీ సర్వీస్ తెలిపింది.

**వరుస పెట్టిన క్షిపణుల దాడి**

32 ఏళ్ల విక్టోరియా షెవ్కో తన భర్త, ఏడుగురు పిల్లలతో అపార్ట్‌మెంట్ బ్లాక్ కారిడార్‌లో ఆశ్రయం పొందుతూ బిగ్గరగా పేలుళ్లు విన్నారు. అలారం మొదలైనప్పుడు బాలిస్టిక్ మిస్సైళ్లు ఉన్నాయని చూసి కారిడార్‌కు వెళ్లామని, ఆ తర్వాత ఒక్కొక్క మిస్సైల్ ఒకదాని తర్వాత మరొకటి అన్నట్లుగా పేలుళ్లు సంభవించాయని చెప్పారు. నిరంతర దాడుల ఒత్తిడి మానసికంగా చాలా కష్టంగా ఉందని, ఇది మునుపటి కంటే ఇప్పుడు రోజువారీగా జరుగుతోందని అన్నారు.

**జిల్లాల్లో మంటలు**

స్వియాటోషిన్స్కీ జిల్లాలో మంటలు చెలరేగిన ఇంటి నుంచి నలుగురిని సహాయక సిబ్బంది రక్షించారు. షెవ్‌చెంకివ్‌స్కీ జిల్లాలో మూడు అంతస్తుల భవనం మంటల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి ప్రయత్నించారు. ఒకరి మృతదేహం లభ్యమైంది. సోలోమ్యాన్‌స్కీ, డెస్నియన్స్కీ, డ్నిప్రో జిల్లాల్లోనూ అగ్ని ప్రమాదాలకు స్పందించారు.

**ఉక్రెయిన్ ఆర్మీ సైట్లు లక్ష్యంగా దాడి**

రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకారం కీవ్‌పై దాడి ఉక్రెయిన్ సైనిక సంబంధిత సైట్లను లక్ష్యంగా చేసుకుంది. ఫ్లెమింగ్ డ్రోన్లు, నెప్ట్యూన్ గైడెడ్ మిస్సైల్ భాగాలు ఉత్పత్తి చేసే ప్లాంట్లు, డ్యూయల్ యూజ్ వస్తువులు నిల్వ ఉంచే పోస్టల్ టెర్మినల్, డ్రోన్లు, రోబోటిక్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సామగ్రి అసెంబ్లీ చేసే ప్రాంతాలు ఇందులో ఉన్నాయి.

ఉక్రెయిన్‌కు యుఎస్ క్షిపణుల తయారీ లైసెన్సు

ఉక్రెయిన్‌కు పేట్రియాట్ క్షిపణుల ఉత్పత్తికి లైసెన్సులు ఇవ్వడానికి సిద్ధమని ఉక్రెయిన్‌కు పేట్రియాట్ మిస్సైళ్ల ఉత్పత్తి లైసెన్సులు ఇవ్వడానికి సిద్ధమని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇది రష్యా బాలిస్టిక్ మిస్సైళ్లను అడ్డుకోవడంలో అత్యంత ప్రభావవంతమైన విధానం కావచ్చు. ఇలాంటి దాడుల నుంచి కీవ్ రక్షణను బలోపేతం చేయవచ్చు. అయితే లైసెన్సు ఎప్పుడు ఇచ్చేది ట్రంప్ స్పష్టం చేయలేదు. తాజా దాడి ఉక్రెయిన్‌కు అమెరికా తయారీ పేట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ల కొరతను మళ్లీ హైలైట్ చేసింది.

# లార్డ్స్ వన్డేలో భారత్‌పై ఇంగ్లాండ్ విక్టరీ

(మొదటి తరువాయి)

ఒకే ఒక్క మ్యాచ్‌లో గెలిచింది. ఈ మ్యాచులో టాస్ గెలిచిన ఇంగ్లాండ్.. బ్యాటింగ్ ఎంచుకుంది. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ ఆ జట్టు బ్యాటర్లు అదరగొట్టారు. ఓపెనర్ బెన్ డకెట్ (141) సెంచరీ చేయగా, జాకబ్ బెథెల్ (91), జో రూట్ (48 బంతుల్లో 74 నాటౌట్) రాణించారు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో ఇంగ్లాండ్.. 3 వికెట్ల నష్టానికి 387 పరుగులు స్కోరు చేసింది. భారత బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2, ప్రిన్స్ యాదవ్ ఒక వికెట్ తీశారు. అనంతరం ఛేజింగ్ ప్రారంభించిన భారత్‌కు ఓపెనర్లు అదిరే ఆరంభం ఇచ్చారు. గిల్, రోహిత్ కలిసి తొలి వికెట్‌కు 147 పరుగులు జోడించారు. ఆ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సైతం సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో భారత్ ఓ దశలో 38.3 ఓవర్లలో 260/1తో పటిష్ట స్థితిలో నిలిచింది. కానీ సమయంలో సామ్ కర్రన్ భారత బ్యాటర్లను కట్టడి చేశాడు. వైవిధ్యంగా బంతులేసిన అతడు.. విరాట్ కోహ్లీ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్‌ను ఔట్ చేశాడు. దీంతో భారత్ ఓటమి కాస్త ముందుగానే ఖరారైంది. చివరకు టీమిండియా 50 ఓవర్లలో 360 పరుగులు చేసింది. 20 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ గెలిచింది. ఈ విజయంతో ఇంగ్లాండ్ 2-1తో సిరీస్ కైవసం చేసుకుంది. ఈ సిరీస్ తొలి మ్యాచులో భారత్ గెలవగా.. ఆ తర్వాత వరుసగా రెండు మ్యాచులలో ఇంగ్లాండ్ జయకేతనం ఎగురవేసింది. ఇక ఈ సిరీస్ కోల్పోయినా.. ఈ మ్యాచులో రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం కాస్త ఊరటనిచ్చింది.

# 20 వ తేదీ నాటి గ్రీవెన్స్ హెల్ప్ డెస్క్ ద్వారా దరఖాస్తులు స్వీకరణ

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



**మెదక్ జిల్లా - ,జూలై 19 (నేటి దర్శిని)**
ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో.....ఈ నెల 20 వ తేదీన జరిగే ప్రజావాణి కార్యక్రమం హెల్ప్ డెస్క్ ద్వారా దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 20 వ తేదీన సోమవారం ఉమ్మడి జిల్లా మంత్రివర్యుల సమావేశం సంగారెడ్డి లో ఉన్నందున. జిల్లా కలెక్టర్, తోపాటు వివిధ శాఖల అధికారులందరూ సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశానికి హాజరు కావాల్సి ఉన్నందున . అధికారులు అందుబాటులో ఉండరు ఆరోజున జరగాలిసిన గ్రీవెన్స్ దరఖాస్తుల ని హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్...





**పాపన్నపేట ,జూలై 19 (నేటి దర్శిని)**
మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఆదివారం సిబ్బందితో కలిసి వెళ్లి చూడగా ఇసుక లోడ్ కలిగిన 3ట్రాక్టర్లు, ఇసుక తరలించేందుకు ప్రయత్నించిన మరో 6ట్రాక్టర్లను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ట్రాక్టర్ లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.మండలంలో మంజీరా నది, చెరువుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎక్కడైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా..

**5వ వార్డ్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము**



**ఆమనగల్లు,జూలై 19 (నేటి దర్శిని)**
అధైర్య పడొద్దు అండగా ఉంటానని ఆమనగల్లు 5వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము అన్నారు. నల్ల వారి పల్లి గ్రామానికి చెందిన జంగయ్య గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రాము జంగయ్యను పరామర్శించి తన వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ అండగా ఉంటానని జంగయ్య కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్,ఎల్లయ్య, వెంకట్,కిష్టయ్య, కృష్ణయ్య,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మురుగు నీటి శుద్ధికరణ యంత్రం ప్రారంభం

**పున్న జగన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు**



**రామన్నపేట ,జూలై 19 (నేటి దర్శిని)**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో నేడు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా ఐఐసిటి సమస్త నిర్మించిన మురుగునీటి శుద్ధి యంత్రం ప్లాంటును ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది ,కావున సిరిపురం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిదులుప్రతి ఒక్కరు సమయాన్ని పాటిస్తూ కార్యక్రమానికి విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ రామన్నపేట మండలాధ్యక్షుడు పున్న జగన్ ఒక ప్రకటనలో కోరడం జరిగింది.

# హంద్రీనీవా ప్రాజెక్ట్ పరిరక్షణకు పోరుబాట

**-చోళసముద్రం వద్ద హంద్రీనీవా కాలువ పరిశీలన**
**-లైనింగ్ పనుల్లో భారీ ఎత్తున అవినీతి జరిగిందన్న నేతలు**
**-హంద్రీనీవా సామర్థ్యాన్ని 11,500 క్యూసెక్కులకు పెంచాలి**



**అనంతపురం బ్యూరో, జూలై 19 (నేటి దర్శిని)**
హంద్రీనీవా ప్రాజెక్టు పరిరక్షణ, గ్రేటర్ రాయలసీమ సాగునీటి హక్కుల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టింది. పార్టీ నిర్ణయం మేరకు ఆదివారం ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం చోళసముద్రం సమీపంలోని హంద్రీనీవా కాలువను వైఎస్సార్సీపీ నేతలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సుమారు రెండు కిలోమీటర్ల మేర రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ కమిటీ అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ నార్పల సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపీ రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ తదితరులు పాదయాత్ర నిర్వహిస్తూ కాలువ లైనింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి వల్లే హంద్రీనీవా ప్రాజెక్టు రూపుదిద్దుకుందని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కాలువ సామర్థ్యాన్ని 6,300 క్యూసెక్కులకు పెంచే చర్యలు చేపట్టగా, కూటమి ప్రభుత్వం టెండర్లు రద్దు చేసి 3,850 క్యూసెక్కులకే పరిమితం చేసిందని ఆరోపించారు. రెండేళ్లలో రూ.3 వేల కోట్లు ఖర్చు చేశామని ప్రభుత్వం చెబుతున్నా, అనంతపురం జిల్లాకు ఆశించిన స్థాయిలో నీరు ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వస్తే హంద్రీనీవా సామర్థ్యాన్ని 11,500 క్యూసెక్కులకు విస్తరిస్తామని ప్రకటించారు.కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ, రాయలసీమ ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను నిలిపివేశారని విమర్శిస్తూ, ఆ ప్రాజెక్టు కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, హంద్రీనీవా లైనింగ్ పనుల్లో నాణ్యత లోపించడంతో పాటు భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. తెలంగాణలోని అక్రమ ప్రాజెక్టులపై ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, హంద్రీనీవా లైనింగ్ పనుల్లో నాణ్యత లోపించడంతో పాటు భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. తెలంగాణలోని అక్రమ ప్రాజెక్టులపై ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.

# కమ్యూనిస్టులు మరింత బలపడాలి..

**-చట్టసభల్లో ప్రజల గొంతుకను వినిపించాలి**
**-పోరాటాలకే పరిమితం కాకూడదు**
**-స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండండి**
**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**




**తిరుపతి సిటీ ,జూలై 19 (నేటి దర్శిని)**
భారతదేశంలో నేటి పరిస్థితుల దృష్ట్యా కమ్యూనిస్టులు మరింత బలపడాల్సిన సమయం ఆసన్నమైంది. చట్ట సభల్లో ప్రజల గొంతుక వినిపించాలి. కమ్యూనిస్టులు కేవలం పోరాటాలు, ఆందోళనలకే పరిమితం కాకూడదు. ప్రధాన రాజకీయ పార్టీల్లాగే ప్రజల్లోబల్పడాలని అలాగే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి కార్యకర్తలు సిద్ధపడాలి కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ముందుకెళ్లాలి. నిరంతరం ప్రజలతో మమేకం కావాలి. సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను శాస్త్రీయంగా వాస్తవాలను చెప్పి తిప్పి కొట్టాల ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలోని గంధమనేని శివయ్య, కృష్ణారెడ్డి భవన్ లో మూడు రోజుల పాటు జరిగిన సైద్ధాంతిక శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ.. సమాజంలో అనాగరిక వ్యవస్థను రూపుమాపి సామాజిక మార్పు కోసం కమ్యూనిస్టు పార్టీ అనేక చారిత్రక పోరాటాలు సాగించిందన్నారు. నాటి సామాజిక రుగ్మతలను, ముఖ్యంగా సతీసహగమనం వంటి దురాచారాలను రూపుమాపడంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. భూస్వామ్య వ్యవస్థను, పెట్టుబడిదారీ విధానాలను గట్టిగా ఢీకొట్టింది కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు. దోపిడీ వర్గాల నుండి పేద, బడుగు, బలహీన వర్గాల హక్కులను కాపాడి రక్షణగా నిలిచామన్నారు. సమాజంలో చైతన్యం తీసుకురావడానికి ఎంతో మంది అభ్యుదయ రచయితలను కళాకారులను కమ్యూనిస్టు పార్టీ తయారు చేసిందని కొనియాడారు.

**చట్ట సభల్లో మళ్లీ అడుగు పెడదాం..**

ప్రస్తుత తరుణంలో కమ్యూనిస్టు పార్టీ బలపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తిరిగి చట్టసభల్లో సత్తా చాటి ప్రజల గొంతుకను గట్టిగా వినిపించాలన్నారు. కమ్యూనిస్టులంటే కేవలం పోరాటాలు, ఆందోళనలకే పరిమితం అనే భావనను దాటి, ప్రజల్లోకి వెళ్లాలన్నారు. కుహనా రాజకీయాలకు బుద్ధి చెప్పేందుకు వీలుగా రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఆదేశించారు. ప్రతి కార్యకర్త పార్టీ పట్ల సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ఉంటూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కార్యాచరణను రూపొందించుకొని పాలకవర్గాలను ఢీ కొట్టాలన్నారు. సోషల్ మీడియా ద్వారా కమ్యూనిస్టులపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను శాస్త్రీయంగావాస్తవాలతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

# గూడూరు సమన్వయకర్తగా నియామకం

**-కాకాణిని కలిసిన బూదూరు గురవయ్య**



**నెల్లూరు, ,జూలై 19 (నేటి దర్శిని)**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్తగా ఇటీవల నియమితులైన గూడూరు మండల పరిషత్ అధ్యక్షుడు బూదూరు గురవయ్య, మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురవయ్యకు కాకాణి గోవర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలతో సమన్వయం పెంచుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలపై చురుకుగా స్పందించాలని, పార్టీ శ్రేణులతో నిరంతరం అనుసంధానంగా ఉండాలని చెప్పారు. గూడూరు నియోజకవర్గానికి ప్రత్యేక రాజకీయ చరిత్ర ఉందని, గతంలో ప్రజలకు సేవలందించిన నాయకుల స్ఫూర్తితో ముందుకు సాగాలని గురవయ్యకు సూచించినట్లు తెలిపారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేసి ప్రజల్లో విశ్వాసం పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురవయ్యకు మరోసారి అభినందనలు తెలియజేస్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పూర్తి సహకారం అందించాలని కాకాణి కోరారు.

# భూకబ్జా ముఠాకు చెక్ పెట్టిన పోలీసులు

**-కోట్ల రూపాయిల భూమిని కాజేయాలన్న కుట్రను భగ్నం --చేసిన పోలీసులు**
**-13మంది నిందితులు.. 8 మంది అరెస్టు**
**-మిగిలిన నిందితులను చట్ట ప్రకారం అరెస్టు చేస్తాం**
**-జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, ,జూలై 19 (నేటి దర్శిని)**
శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు రూ.3 నుంచి రూ.4 కోట్ల విలువైన ఖాళీ స్థలాన్ని నకిలీ పత్రాలు, తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలు, నకిలీ వారసత్వ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు కుట్ర పన్నిన భూకబ్జా ముఠా గుట్టును శ్రీకాకుళం రూరల్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇప్పటివరకు 8 మంది నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచినట్లు జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మొత్తం 13 మంది నిందితుల ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో గుర్తించినట్లు తెలిపారు. అరెస్టయిన వారిలో అడబాల అలియాస్ అండవరపు రజని, తెలుగు సతీష్ కుమార్, సాలిపిల్లి లక్ష్మణరావు, ముదాడ్ల ఉపేంద్ర కుమార్, జెగురిపాటి ఉపేంద్రరావు, మామిడి గోపాలకృష్ణ, సాంబాన సాంబశివరావు, కూన పెద్దిరాజు ఉన్నారు. మరో ఐదుగురు నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. 1988, 1992 సంవత్సరాల్లో చాపురం గ్రామ పంచాయతీ, బలగ పరిధిలోని సర్వే నంబర్ 35/13లో ఉన్న ప్లాట్లను ఫిర్యాదుదారుడి తండ్రి కట్ట కనక లింగేశ్వరరావు చట్టబద్ధంగా కొనుగోలు చేశారు. ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో నివసిస్తుండటంతో ఆ స్థలం చాలా కాలంగా ఖాళీగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని నిందితులు ముందస్తు పథకం ప్రకారం కబ్జాకు కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు. ఈ కుట్రలో భాగంగా అసలు యజమాని జీవించి ఉన్నప్పటికీ మరణించినట్లు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించి, దాని ఆధారంగా నకిలీ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు తయారు చేశారు. అనంతరం తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలు రూపొందించి కోట్ల రూపాయల విలువైన భూమిపై యాజమాన్య హక్కు చెలాయించేందుకు ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. స్థలానికి ప్రహరీ నిర్మించే ప్రయత్నాన్ని అసలు యజమాని కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దర్యాప్తులో నకిలీ పత్రాల తయారీ, తప్పుడు వారసత్వ ధ్రువీకరణ, అక్రమ రిజిస్ట్రేషన్ వంటి అంశాలు బయటపడ్డాయని ఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి నకిలీ రబ్బరు స్టాంపులు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, భూములు కొనుగోలు చేసే ముందు భూ రికార్డులు, యాజమాన్య పత్రాలు, వారసత్వ ధ్రువీకరణలు, రిజిస్ట్రేషన్ వివరాలను సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. రూ.5 లక్షలకు మించిన భూ లావాదేవీలను పాన్ కార్డు వివరాలతోనే నిర్వహించాలని తెలిపారు. నకిలీ పత్రాల సృష్టి, ప్రభుత్వ రికార్డుల తారుమారు, భూ కబ్జాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కేజీఎఫ్ డైరెక్టర్ హార్రర్ సినిమా..
## 418 రిలీజ్ టైం ఫిక్స్




మూవీ లవర్స్‌కు కమర్షియల్ ఎంటర్‌టైనర్లను అందించిన బ్యానర్లలో టాప్‌లో ఉంటుంది మైత్రీ మూవీ మేకర్స్. కానీ ఈ వెంచర్‌లో ఇప్పటివరకు హార్రర్ జోనర్‌లో మాత్రం సినిమా రాలేదు. ఈ సారి మైత్రీ మూవీ మేకర్స్ 418 సినిమాతో హార్రర్ జోనర్‌లోకి తొలిసారి ఎంటరైంది. పతంగ్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఇంటర్నెట్, సోషల్ మీడియా పర్సనాలిటీ ప్రీతి పగడాల ఈ మూవీలో లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. చరణ్ లక్కరాజు, సూర్య రాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కీర్తన్ నాదగౌడ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్నాడు.తెలుగు హార్రర్ ఫిల్మ్ విడుదల తేదీని ప్రకటించారు. 418 చిత్రాన్ని జులై 31న గ్రాండ్‌గా విడుదలచేస్తున్నట్టు ప్రకటించారు. ముంగురులు తిరిగిన పొడవాటి కురులతో ఉన్న ఓ యువతికూర్చున్న బ్యాక్ లుక్‌ను షేర్ చేయగా.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. దినేశ్ దినకరన్, సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రానికి వెంకీ జీజీ మ్యూజిక్ కంపోజర్‌గా వ్యవహరిస్తున్నాడు.




# తగ్గేదేలే.. రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 మరో అరుదైన రికార్డు..!



శాండల్‌వుడ్ నుంచి రిలీజ్ తెలుగుతోపాటు గ్లోబర్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన చిత్రాల్లో టాప్‌లో ఉంటుంది కాంతార. కన్నడ స్టార్ రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో లీడ్ రోల్‌లో నటించిన పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు ప్రీక్వెల్‌గా కాంతార చాప్టర్ 1 వచ్చిందని తెలిసందే. తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ట్రెండ్ క్రియేట్ చేసింది. 2025లో విడుదలై హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన భారతీయ సినిమాల జాబితాలో టాప్‌లో నిలిచిన కాంతార చాప్టర్ 1 ఖాతాలో అత్యంత అరుదైన రికార్డు నమోదైంది. బీ అజనీష్ లోక్‌నాథ్ కంపోజ్ చేసిన బ్రహ్మలక్ష సాంగ్ 1 మిలియన్స్ రీల్స్ అధిగమించిన తొలి కన్నడ పాటగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ప్రపంచవ్యాప్తంగా మూవీ లవర్స్ విస్తృతంగా రీల్స్ చేయడంతో ఈ చారిత్రక మైల్‌స్టోన్ రికార్డైంది. సినిమా విడుదలైన ఏడాది దాటినా రికార్డులు క్రియేట్‌చేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. డివైన్, మిథికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీలో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. జయరామ్, ప్రమోద్ శెట్టి, ప్రకాశ్ తుమినాడ్, గుల్షన్ దేవయ్య ఇతర కీలక పాత్రలు పోషించారు. కాంతార 3 కూడా రాబోతుండగా.. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనున్నట్టు సమాచారం.



# లైగర్' హీరోయిన్‌కు చేదు అనుభవం..
### నడుముపై చేతులు వేసి అసభ్యకరంగా..


ఈ మధ్యన సినిమా హీరోయిన్లు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా పబ్లిక్ ఈవెంట్స్ లో కొంతమంది వల్ల వారికి తరచూ ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయి. ఎక్కడ పడితే అక్కడ చేతులు వేస్తూ హీరోయిన్లను అసౌకర్యానికి గురి చేస్తున్నారు. ఆ మధ్య ఓ సినిమా ఈవెంట్‌లో హీరోయిన్ రష్మిక భుజాలపై బాలీవుడ్ హీరో చేతులు వేయడంతో ఆమె తీవ్ర అసౌకర్యానికి గురైన సంగతి తెలిసిందే. ఆ వీడియో కూడా నెట్టింట బాగా వైరల్ అయింది. ఇక మొన్నటికి మొన్న ధురంధర్ సింగర్ కు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. తాజాగా 'లైగర్' హీరోయిన్ అనన్యా పాండేకు కూడా ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. వివరాల్లోకి వెళితే.. ఈ మధ్యన సినిమాలతో పాటు ఫ్యాషన్ ఈవెంట్లకు కూడా హాజరవుతోంది అనన్య. అలా తాజాగా ఆమె ముంబైలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ గౌరవ్ గుప్తా నిర్వహించిన ఫ్యాషన్ షోకి హాజరైంది. అక్కడ ర్యాంప్ వాక్ చేసి షో స్టార్ గా నిలిచింది. ఇక్కడి వరకు బాగానే ఉంది కానీ.. ఫ్యాషన్ షో ముగిసిన తర్వాత గౌరవ్ గుప్తాతో కలిసి వేదికపైకి వచ్చి ఫొటోలకు పోజులిచ్చింది అనన్య. అయితే, ఈ సమయంలో అతను ఆ హీరోయిన్ తో కాస్త చనువుగా ప్రవర్తించాడు. అనన్య నడుముపై చేతులు వేసి అసభ్యకరంగా ప్రవర్తించాడు. అతను అలా చేసే సరికి అనన్య కూడా తీవ్ర అసౌకర్యానికి గురైంది. అయితే స్టేజ్ పై ఉండంతో నవ్వుతూనే పక్కకు తప్పుకొని గౌరవ్ కు థ్యాంక్స్ చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది.అనన్య పాండేకు సంబంధించిన ఈ వీడియోపై నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. డిజైనర్ గౌరవ్ గుప్తా వ్యవహరించిన తీరుని తప్పుపడుతూ చాలా మంది నెటిజన్లు అనన్యకు మద్దతుగా కామెంట్స్ పెడుతున్నారు. అదే సమయంలో మరికొంతమంది మాత్రం గౌరవ్ కు సపోర్టుగా కామెంట్స్ పెడుతున్నారు. గౌరవ్ సరదాగా అలా చేశాడని.. అనన్యతో అతనికి మంచి స్నేహబంధం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# అందరి ముందు తన ప్రేమను బయటపెట్టాడు..
## నేను సరే అన్నాను.. హీరోయిన్ అనుష్క.



టాలీవుడ్ లేడీ సూపర్‌స్టార్, 'జెజమ్మ' అనుష్క శెట్టి పేరు వినగానే అరుంధతి, బాహుబలి, భాగమతి వంటి భారీ చిత్రాలు గుర్తుకువస్తాయి. నటనతోనే కాకుండా తన హుందాతనంతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఈ మంగళూరు బ్యూటీ.. తాజాగా తన పాఠశాల రోజుల్లో జరిగిన మొదటి లవ్ ప్రపోజల్ తాలూకు ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. సాధారణంగా సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలు, ముఖ్యంగా వారి ప్రేమ, పెళ్లి విషయాలపై అభిమానుల్లో ఎప్పుడూ ఒక రకమైన క్యూరియాసిటీ ఉంటుంది. ఒక ఇంటర్వ్యూలో అనుష్క తన స్కూల్ రోజులను గుర్తుచేసుకుంటూ.. తనకు ఎదురైన మొదటి లవ్ ప్రపోజల్ గురించి మాట్లాడారు. తాను స్కూల్లో చదువుకునే రోజుల్లో ఒక అబ్బాయి తన ముందుకు వచ్చి ఎంతో ధైర్యంగా 'ఐ లవ్ యూ' అని ప్రపోజ్ చేశాడని స్వీటీ చెప్పుకొచ్చారు.ఆ వయసులో అసలు 'ఐ లవ్ యూ' అంటే పూర్తి అర్థం ఏంటో కూడా తనకు సరిగ్గా తెలియదని అనుష్క నవ్వుతూ ఒప్పుకున్నారు. అయితే ఆ అబ్బాయి అంత ధైర్యంగా వచ్చి తన మనసులోని మాట చెప్పేసరికి.. తనేమీ పెద్దగా ఆలోచించకుండా వెంటనే 'ఓకే' అని సమాధానం ఇచ్చేసినట్లు క్లారిటీ ఇచ్చారు. ఆ వయసులో ఉన్న అమాయకత్వం, అల్లరి వల్ల ఆ ప్రపోజల్‌ను చాలా లైట్‌గా తీసుకున్నానని, కానీ జీవితంలో ఆ క్షణాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని ఆమె ఎమోషనల్‌గా పంచుకున్నారు.యోగా టీచర్‌గా కెరీర్ ప్రారంభించి, నాగార్జున 'సూపర్' సినిమాతో వెండితెరకు పరిచయమైన అనుష్క.. ఆ తర్వాత హీరోలతో సమానమైన స్టార్‌డమ్ సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం 40 ఏళ్లు దాటినా ఆమె ఇంకా సింగిల్‌గానే ఉంటుండటంతో తరచూ ఆమె పెళ్లిపై రకరకాల రూమర్స్ వస్తూనే ఉంటాయి. ముఖ్యంగా కొందరు బిజినెస్‌మెన్‌లతో ఆమె పెళ్లి జరగబోతోందంటూ వచ్చే వార్తలను ఆమె టీమ్ ఖండిస్తూనే ఉంది. ప్రస్తుతం అనుష్క తెలుగులో వైవిధ్యమైన ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. స్వీటీ పంచుకున్న ఈ స్కూల్ డేస్ క్రష్ స్టోరీ ఇప్పుడు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

# టాక్సిక్ సాంగ్ విషయంలో వివాదం..
## హీరోయిన్‌కు అండగా బ్రిటీష్ యాక్టర్




టాక్సిక్ సినిమా ప్రమోషన్ స్టార్ట్ అయిన దగ్గర నుంచి ఏదో వివాదం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా తొలి టీజర్ విషయంలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. సెకండ్ టీజర్ ఒకే అనిపించినా... ఫస్ట్ సింగిల్‌తో మరోసారి చర్చ మొదలైంది. హీరోయిన్ కియారాను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియా రచ్చ మొదలైంది. అసలు టాకి?క్ విషయంలో వివాదాలు కారణమేంటి..? ఈ కాంట్రవర్సీ మీద యూనిట్ రియాక్షన్ ఏంటి..? టాక్సిక్ సినిమా ప్రమోషన్ స్టార్ట్ అయిన దగ్గర నుంచే వివాదాలు షురూ అయ్యాయి. తొలి టీజర్‌లో బోల్డ్ కంటెంట్‌తో షాక్ ఇచ్చిన మూవీ టీమ్, ఆ తరువాత కూడా అదే ట్రెండ్ కంటిన్యూ చేస్తోంది. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనే ట్యాగ్ లైన్‌తో వస్తున్న ఈ సినిమా కంటెంట్ విషయంలో ఓన్లీ ఫర్ అడల్ట్స్ అన్న వార్నింగ్ ఇస్తోంది. రీసెంట్‌గా రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ విషయంలో హీరోయిన్ కియారా మీద ట్రోల్స్ వైలర్ అవుతున్నాయి. పెళ్లి తరువాత కియారా ఇంత బోల్డ్‌గా నటించటం మీద సోషల్ మీడియాలో కామెంట్స్ వినిపిస్తున్నాయి. దీంతో యూనిట్ సభ్యులు కియారాకు మద్దతుగా కామెంట్స్ చేస్తున్నారు. అదే పాటలో నటించిన యష్‌కు కూడా పెళ్లైంది. కానీ ఆయనను హ్యాండ్సమ్ అని పొగుడుతూ కియారాను మాత్రమే ట్రోల్ చేయటం ఏంటి అంటూ ఫైర్ అయ్యారు నటుడు బెనెడిక్ట్. కేజీఎఫ్ 2 తరువాత లాంగ్ బ్రేక్ తీసుకున్న యష్, ఏరి కోరి టాక్సిక్ సినిమాను సెలెక్ట్ చేసుకున్నారు. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ రూపొందిస్తున్న ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. డ్రగ్స్ మాఫియా నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాను ఇండియన్ లాంగ్వేజెస్‌తో పాటు ఇంగ్లీష్‌లోనూ భారీగా రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.


**Published and Owned by Katta Hima Pavani Published 19-8-35A,6th Lane, Old Raja Rajeshwaripeta, Vijayawada, Krishna, Andhrapradesh-520001 Printed at Neti Darshini Publications H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505, Editor: Katta Hima Pavani, PRGI NO: APTEL/26/A5450**